క్లుప్తంగా

విద్యార్థులకు 'బిగ్ హెల్ప్'


కాస్మొటిక్ వస్తువులు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

టెక్కలి: బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం టెక్కలి మండలం పాతనౌపడలో గల తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు కాస్మొటిక్ వస్తువులను అందజేశారు. సంస్థ డైరెక్టర్ ఆర్.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ కృష్ణారావు, హెచ్ఎం ఎ.ధర్మారావు, ఉపాధ్యాయులు బి.విద్యావతి, బి.లత, జె.శ్రీనివాసరావు, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చాకిపల్లి విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులు

టెక్కలి రూరల్: కర్నూలులో ఈ నెల 18 నుంచి 20 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.పార్థసారథి, డి.యశ్వంత్‌కుమార్, చాకిపల్లి అక్షయ్‌లు ఎంపికైనట్లు హెచ్ఎం ఎం.అనురాధ శుక్రవారం తెలిపారు. వీరంతా శుక్రవారం కర్నూలు బయలు దేరినట్లు చెప్పారు. వీరిని పి.జగదీష్, కె.దాలయ్య, కె.నారాయణరావు, పి.చిన్నారావు, వ్యాయామోపాధ్యాయులు బాడాన నారాయణరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రాజు


రాజు

ఇచ్ఛాపురం రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి అండర్–14 బాలుర కబడ్డీ పోటీలకు డొంకూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఈ.రాజు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హెచ్ఎం జె.సరోజిని విద్యార్థిని అభినందించారు. ఈ నెల 18 నుంచి 20 వరకు అన్నమయ్య జిల్లా చిట్వేల్ వేదికగా జరిగే పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు.

బీజేపీ కన్వీనర్‌గా రవిబాబ్జీ

టెక్కలి: బీజేపీ టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా అట్టాడ రవిబాబ్జీని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. కో కన్వీనర్‌గా నడుపూరు లక్ష్మీనారాయణను నియమించారు.

వైద్యసేవలు విస్తృతం చేయండి


సమావేశం నిర్వహిస్తున్న ప్రతినిధులు, అధికారులు

కవిటి: ప్రభుత్వం వైద్యరంగానికి అందిస్తున్న సేవల్ని ప్రజలకు విస్తృతస్థాయిలో అందించేలా సిబ్బంది కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ ఆధ్వర్యంలో బొరివంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా నెలవారీ ఎంతమందికి సేవలందిస్తున్నారే వివరాల్ని విధిగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మెడికల్ ఆఫీసర్లపై ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ పి.శేఖర్, ఎంపీడీఓ పి.సూర్యనారాయణ, సర్పంచ్ బి.శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ దుద్ది సతీష్, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.నీలయ్య, మెడికల్ ఆఫీసర్ ఎం.హరిత పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు


ల్యాబ్ పరికరాలను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ అనురాధ

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు మెరుగవుతున్నాయని అడిషనల్ డీఎంహెచ్ఓ అనురాధ అన్నారు. శుక్రవారం ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేశారు. పరికరాలు, వాటి పనితీరు, సేవలపై ఆరా తీశారు. హెచ్ఐవీ, టీబీ పేషెంట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు.

బెల్లుపడలో కుంకుమ పూజలు



కంచిలి: బెల్లుపడ గ్రామంలో రాధాకృష్ణ ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఊరంతా చవితి సందడి

నాగుల చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. శుక్రవారం ఉదయాన్నే పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతకు పూజలు నిర్వహించారు. అందరూ బాగుండాలని ఆకాంక్షిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. పుట్టలో పాలు, గుడ్లు వేసి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులంతా ఒకేచోట చేరి సందడి చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


పలాస: మామిడిపల్లిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు


వజ్రపుకొత్తూరు: నాగదేవతకు పూజలు చేసి నమస్కరిస్తున్న భక్తులు


ఇచ్ఛాపురం: రామలింగేశ్వరాలయం వద్ద..


వజ్రపుకొత్తూరు రూరల్: పెదవంక బాతుపురంలో నాగమ్మకు పూజలు చేస్తున్న భక్తులు


లింగాలవలసలో నాగుల చవితి పూజలు చేస్తున్న భక్తులు


టెక్కలిలో పూజలు చేస్తున్న భక్తులు


సోంపేట: చవితి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


కాశీబుగ్గ: రంగోయిలో పూజలు చేస్తున్న భక్తులు


కవిటిలో నాగులచవితి వేడుకల్లో భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: కొరారీలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు


టెక్కలిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు


కంచిలి: అర్జునాపురంలో పూజలు చేస్తున్న భక్తులు


మందస: పుట్ట వద్ద నాగేంద్రున్ని పూజిస్తున్న భక్తులు

బ్రిడ్జిల నిర్మాణానికి రూ.35 కోట్లు విడుదల

- ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్


పిరియా సాయిరాజ్

సోంపేట: ఇచ్ఛాపురం, సోంపేట మండలాల పరిధిలో నాలుగు బ్రిడ్జిల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.35 కోట్ల నిధులు విడుదల చేసిందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ శుక్రవారం తెలిపారు. ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు నుంచి డొంకూరు మీదుగా పీఎల్‌పురం వరకు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.16.80 కోట్లు, సోంపేట మండలం బారువ వద్ద కొండిరేవు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.45 కోట్లు, బారువ నుంచి మందస మండలం రట్టి గ్రామం వరకు మహేంద్ర తనయ నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.14.60 కోట్లు, రట్టి వద్ద కాలువపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.71 కోట్లు చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ మేరకు ఈ నెల 15న జీఓ 788 విడుదలైందని తెలిపారు. ఇచ్ఛాపురంపై ఉన్న ప్రత్యేక అభిమానంతో బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి

ఇచ్ఛాపురం రూరల్/కంచిలి/కోటబొమ్మాళి:

అభివృద్ధి, సంక్షేమం నిర్విరామంగా కొనసాగాలంటే రాష్ట్రానికి జగనన్నే మళ్లీ సీఎంగా రావాలని లొద్దపుట్టి–2 ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంధాకిని అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లొద్దపుట్టి సచివాయం పరిధిలో జగన్నాథపురంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అభిప్రాయాలను సేకరించారు. కంచిలి మండలం కొల్లూరులో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, కోటబొమ్మాళిలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ నూక సత్యరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ కాల్ల సంజీవరావు, ఎంఎల్‌ఓ తారకేశ్వరరావు, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఆర్.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నందిగాం ఉయ్యాలపేటలో సచివాలయ కన్వీనర్, గృహ సారథులు ఇంటింటా అవగాహన కల్పించారు.


జగన్నాథపురంలో బ్రోచర్ అందిస్తున్న ఎంపీటీసీ ఆశి మంధాకిని


కొల్లూరు సచివాలయం వద్ద పథకాలను వివరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి


నందిగాం: ఉయ్యాలపేటలో ఇంటింటా అవగాహన కల్పిస్తున్న సచివాలయ కన్వీనర్, గృహసారథులు


కోటబొమ్మాళి: పథకాలపై ఇంటింటి ప్రచారం చేస్తున్న గృహ సారథులు

ప్రజల దీవెనలే శ్రీరామరక్ష


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: ప్రజల దీవెనలే జగనన్న ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గోవిందపురం సచివాలయ పరిధిలోని వడ్డివాడలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివన్నారు. నవరత్నాల పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు దువ్వాడ హైందవి, సంపతిరావు రాఘవరావు, ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, పల్లి రామారావు, పల్లి రామచంద్రారావు, ఆర్.రామిరెడ్డి, పల్లి శివ, పి.పాపారావు, మార్పు నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ

కంచిలి: మండలంలోని గోకర్ణపురం సచివాలయం పరిధి జె.నారాయణపురం గ్రామానికి చెందిన లొట్ల మోహనరావు ఇటీవల మృతి చెందారు. ఆయన భార్య రోహిణమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10వేలను ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె.ఖగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ వాసుదేవ్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: అమలపాడులో దున్నవల్లప్పగారి మోహనరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన సోదరి కమలకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను సర్పంచ్ దున్న రత్నం బాలరాజు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు దున్న శాంతి, ఢిల్లీరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగరాజు, సచివాలయం కన్వీనర్ డీపీ కామరాజు పాల్గొన్నారు.

వరి పంట పొలాలు పరిశీలన


హరిపురంలో వరిపంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారులు

మందస: మండలంలోని హరిపురం, పిడిమందస, సవరమధ్య తదితర ప్రాంతాల్లో ఎండిన దశకు చేరిన వరిపంట పొలాలను జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(ఎఫ్‌టీసీ)భవానీశంకర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ లింగాల వెంకటమధు, గొజ్జ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. వర్షాభావ పరిస్థితులతో పాటు స్థానిక సాగునీటి వనరులు ఎండిపోవడంతో పంట నష్టం జరిగినట్లు రైతులు చెప్పారు. మందసను కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. సుమారు 625 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు నివేదికలు అందాయని అధికారులు తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో హరిపురం సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, పిడిమందస సర్పంచ్‌లు సేనాపతి ఉమామహేశ్వరరావు, హరిపురం ఎంపీటీసీ ఆనల అప్పన్న, మార్పు ట్రస్టు చైర్మన్ మట్ట ఖగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నేత గుంపు జగదీష్, వీహెచ్‌ఏ తులసీరావు, వీఏఏ పావని తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణానికి చొరవ చూపాలి


సమన్వయకర్త వాణికి విన్నవిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

టెక్కలి: మండల కేంద్రం టెక్కలిలో నూతన కోర్టు భవనం, వసతి సముదాయం నిర్మాణాలకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ బార్ అసోషియేషన్ న్యాయవాదులు శుక్రవారం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, సభ్యులు బి.గౌరీపతి, ఎస్.దివాకర్, ఎల్.బాలకృష్ణ తదితరులు టెక్కలి మండలం లింగాలవలసలో సమన్వయకర్తను కలిసి సమస్య విన్నవించారు. స్థలం అందుబాటులో ఉన్నందున నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు ఉన్నారు.

వైభవంగా సహస్ర సామూహిక కుంకుమార్చన


పూజల్లో పాల్గొన్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: వృశ్చిక సంక్రమాణం సందర్భంగా శుక్రవారం మండపల్లి గారపోలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. 31వ వార్షికోత్సవం సందర్భంగా 1101 మంది మహిళలు సామూహిక సహస్ర కుంకుమ పూజలు, వెయ్యినూటొక్క కుంభాలతో సహస్ర జలాభిషేకం చేశారు. సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్యరెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులతో పాటు ఆంధ్రా, ఒడిశా నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి భాస్కరరావు

సోంపేట: డిసెంబర్ 9న సోంపేట కోర్టుల సముదాయంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి పి.భాస్కరరావు కోరారు. సోంపేట కోర్టుల సముదాయంలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎ.రాము, కంచిలి, సోంపేట, మందస, బారువ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వృశ్చిక సంక్రమణం పూజలు


పూజలు చేస్తున్న మహిళలు

కవిటి: మండలంలోని జగతి గ్రామదేవత మర్లపోలమ్మ అమ్మవారికి శుక్రవారం వృశ్చిక సంక్రమణం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదవితరణ నిర్వహించారు.

రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీ


విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

మందస : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ మేలు చేస్తోందని ఎంపీపీ డొక్కరి దానయ్య, బిన్నళమదనాపురం సర్పంచ్ మార్పు భవాని, వ్యవసాయాధికారి జి.నాగరాజు అన్నారు. బిన్నళమదనాపురంలో శుక్రవారం రైతులకు 40 శాతం రాయితీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పని చేస్తోందన్నారు. ఏ సీజన్‌లో ఆయా విత్తనాలు, రైతు భరోసా వంటి పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం రైతులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మార్పు కృష్ణమూర్తి, వెంకటరమణ, సత్యనారాయణ, ధర్మారావు, దువ్వట్ల రామారావు, మళ్ల రమణ, రైతులు సింహాచలం, సత్యం, డిక్కల ఇంద్రసేనుడు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

టెక్కలి: యూటీఎఫ్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎం.కుమారస్వామి, అధ్యక్షునిగా పి. గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా టి.వైకుంఠరా వు, ఉపాధ్యక్షులుగా ఎస్.ప్రభావతి, డి.పాపారావు తదితరులను ఎన్నుకున్నారు. కె.దాలయ్య ఎన్నికల అధికారిగా, కె.వి.శ్రీరామ్మూర్తి ఎన్నికల పరిశీలకుని గా వ్యవహరించారు. పి.జగదీశ్వరరావు, డి.లక్ష్మీనారాయణ, ఆర్.రమేష్‌కుమార్, ఎస్.కృష్ణారావు తదితరులకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది.

ఘనంగా పుష్కరిణి ప్రతిష్ట మహోత్సవం


పుష్కరిణి మధ్య ధ్యాన ముద్రలో శివయ్య

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక మండపల్లి తోటూరు చిదంబరేశ్వర ఆలయంలో శుక్రవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పుష్కరిణి, లయముఖ ద్వారాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అంతకు ముందు స్వామి వారిని దర్శించుకున్నారు.